**Andhra Christian College, Guntur**
Affiliated to Acharya Nagarjuna University
Sambasivapet main road, Guntur -522001, A. P. India
email:accollegeguntur@ymail.com website: www.accollegeguntur.com

# NATIONAL SERVICE SCHEME

## REPORT

### Participation in Adventure camp at Narkhanda, Himachal Pradesh

Andhra Christian College has achieved a great and proud moment that R. Pavan Manikhanta II B.A. had participated in Adventures camp at "Narkhanda", Himachal Pradesh. The College feels proud to felicitate R. Pavan Manikhanta.






# NATIONAL SERVICE SCHEME





## NATIONAL SERVICE SCHEME






పర్వతారోహణలో

# మణికంఠుడు

సాహస క్రీడల్లో రాణిస్తున్న గుంటూరు యువకుడు

**10 రోజులు.. 120 కిలోమీటర్లు**

10 రోజులపాటు జరిగిన సాహస క్రీడలో తొలి రెండు రోజులు అక్కడ వాతావరణానికి అలవాటు పడేలా రోజుకు 5 కిలోమీటర్ల మేర నడకలో తర్ఫీదు ఇచ్చారు. మిలిగిన ఎని మిది రోజులు 120 కి.మీ. ట్రెక్కింగ్, రాపెల్లింగ్(తాడు సాయంతో ఎత్తైన కొండపైకి ఎక్కడం), 180 అడుగుల రాక్ క్లైంబింగ్(కొండపైకి ఎక్కడం), రివర్ క్రాసింగ్, వ్యాలీ క్రాసింగ్(నదులు, లోయలు దాటే సాహస యాత్ర కొనసాగింది.

తాడు సాయంతో పర్వతారోహణ చేస్తున్న పవన్‌మణికంఠ

ఈ యాత్రలో ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ సాహస యాత్రలో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఒక వైద్యుడు, ఐదు మంది ప్రోగ్రాం అధికారులు, 5 మంది సాహస క్రీడల శిక్షకుల నేతృత్వంలో సాహసయాత్ర విజయవంతంగా ముగిసింది.

**దేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొస్తా: పవన్ మణికంఠ**

ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలను అధిరోహించి దేశానికి మంచి పేరు తీసుకువస్తా. నాన్న రేపల్లి మురళీకృష్ణ ప్రైవేటు దుకాణంలో చిరుద్యోగి, అమ్మ దుర్గాభవాని గృహిణి. నాన్న కష్టపడి తనను, తన సోదరుడిని చదివిస్తున్నారు. ఎత్తైన పర్వతాలను అధిరోహించి అమ్మ, నాన్నకు, కళాశాలకు, దేశానికి మంచిపేరు తీసుకురావాలనేది నా కోరిక.

# Andhra Christian College, Guntur

Affiliated to Acharya Nagarjuna University

Sambasivapet main road, Guntur -522001, A. P. India

email:accollegeguntur@ymail.com website: www.accollegeguntur.com


## NATIONAL SERVICE SCHEME

### విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**నగరంపాలెం, న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువుతో పాటు శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే క్రీడల్లోనూ రాణించాలని ఏసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. దేవ కుమార్ తెలిపారు. కులూమనాలీలో 15 రోజుల పాటు నిర్వహించిన 90 కి.మీ పర్వతారోహణ పోటీలో విజయం సాధించిన పవన్‌కుమార్‌ను ఏసీ కళాశాలలో బుధవారం అధ్యాపక బృందం సత్కరించింది. అసోసియేట్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.అనితాసుజన్, డాక్టర్ చుక్కా ప్రవీణ్, పీఎస్ఎస్ అనూజ, డాక్టర్ ప్రీతమ్‌కుమార్, ప్రశాంతి పాల్గొన్నారు.



పవన్‌మణికంఠను అభినందిస్తున్న ప్రిన్సిపల్ దేవకుమార్

### సాహస కృత్యాల్లో శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: హిమాచల్‌ప్రదేశ్‌లోని నార్కండ్ ప్రాంతంలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అల్లైడ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో గత నెల 28 నుంచి ఈనెల 6వ తేదీ వరకూ జరిగిన సాహస శిబిరంలో పాల్గొని వచ్చిన ఆంధ్ర క్రైస్తవ (ఏసీ) కళాశాల బీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి ఆర్.పవన్ మణికంఠను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. దేవకుమార్ అభినందించారు. ఏసీ కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దేవ కుమార్ మాట్లాడుతూ సాహస శిబిరంలో ప్రధానంగా 11,152 అడుగుల ఎత్తైన కొండను అధిరోహించుట, రివర్ క్రాసింగ్ రీపోలింగ్, రాక్ క్లైంబింగ్, వాలీ క్రాసింగ్ తదితర సాహస కృత్యాల్లో శిక్షణ పొందాడని వివరించారు. ఈసందర్భంగా విద్యార్థి పవన్ మణికంఠను డాక్టర్ దేవకుమార్, అసోసియేట్ ప్రిన్సిపాల్ డాక్టర టి.అనితా సూసన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సీహెచ్ ప్రవీణ్, పీఎస్ఎస్ అనూజ, మేనేజర్ ప్రశాంతి, డాక్టర్ బి. విజయ కుమార్, డాక్టర జీపీ ప్రీతమ్ ప్రకాష్ అభినందించారు.



పవన్ మణికంఠను అభినందిస్తున్న దేవకుమార్

### మానసిక వైద్యులకు సన్మానం

గుంటూరు మెడికల్: నగరానికి చెందిన సీనియర్ మానసిక వ్యాధి వైద్యనిపుణులు డాక్టర్ ఎవీఎల్ నరసింహారావు, డాక్టర్ ఎస్ వి రమణరావును బుధవారం నగరానికి చెందిన వైద్యులు బ్రాడీపేటలో సన్మానించారు. స్టేట్ మెంట్ హెల్త్ యాక్ట్ నాన్ అఫీషియల్ సభ్యుడిగా డాక్టర్ నరసింహారావును, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ రమణరావును ఇటీవల కాలంలో ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ మాట్లాడుతూ స్కిజోఫ్రెనియా ఫౌండేషన్ పేరుతో రెండు దశాబ్దాలుగా ఉచిత వైద్యసేవలను అందిస్తున్న డాక్టర్ నరసింహారావును మానసిక వ్యాధుల చట్టం అమలు చేసే కమిటీలో నియమించటం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. సన్మానం చేసిన వారిలో సర్వీస్‌హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ తాతా సేవకుమార్, ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షుడు మేడూరి రాజేంద్రప్రసాద్, టీడీపీ నగర కార్యదర్శి పూల విజయలక్ష్మి ఉన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

